# 2011- రాశిఫలాలు

## కుంభం

**జనవరి** సన్నిహితులతో కలిసి సంతోషంగా గడుపుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు అమలు చేస్తారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. నూతన అవకాశాలు లాభిస్తాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ది పొందుతారు. ఎంతోకాలంగా వేధిస్తున్న దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. జీవితభాగస్వామి నుండి సహాయసహకారాలను అందుకుంటారు. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగులలో ఆర్ధిక ప్రయోజనాలు ఉంటాయి. రాజకీయ కళారంగాల వారికి పదవీయోగం, సన్మానాలు, సత్కారాలు పొందుతారు. నిత్యం ఆరావళి కుంకుమతో శ్రీ మహాలక్ష్మీదేవిని పూజించండి.

**ఫిబ్రవరి** ఇంతకాలం పడ్డ శ్రమ ఫలిస్తుంది. పనులు సాఫీగా సాగుతాయి. సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమై ఊరట చెందుతారు. నూతన ఉద్యోగ, విద్యావకాశాలు లాభిస్తాయి. వాహనాలు ఆభరణాలు కొనుగోలు చేస్తారు. ప్రత్యర్థులు మిత్రులుగా మారి చేయూత నందిస్తారు. వృత్తి, వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగులకు కలిసి వచ్చే కాలం. పారిశ్రామిక, కళారంగాల వారికి అనుకూలం. దూర ప్రాంత ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు నూతన ఒప్పందాలు కుదుర్చుకునేటప్పుడు సాంకేతికపరమైన అంశాలపట్ల జాగ్రత్త వహించండి.

**మార్చి** ఈ మాసం మీకు ఇష్టం లేకపోయినా ప్రయోజనాల పరిరక్షణకు తలవంచాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. స్వల్పకాల పరిస్థితుల వలన సహాయ సహకారాలను అందుకుంటారు. ఆదాయ వ్యయాలలో సమతుల్యతను సాధించడానికి మీరు చేసే ప్రయత్నాలు కలిసి వస్తాయి. చెవి, ముక్కు గొంతు సంబంధితమైన చిన్న చిన్న ఇబ్బందులేర్పడ తాయి. క్రయవిక్రయాలు సాగించేటప్పుడు జాగరూకతతో మెలగండి. పరపతి ఉపకరిస్తుంది. మీతో ఏకీ భవించే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. నిత్యం సిద్ధగంధంతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పూజించండి.

**ఏప్రిల్** ఈ మాసం గతంలో ఒకరికిచ్చిన వాగ్ధానాన్ని నిలుపుకోవడానికి మీరు చేసే కృషి ఫలిస్తుంది. దూరప్రయాణాలను వాయిదా వేయడం మంచిది. సంతతి విషయమై చింతించవలసిన అవసరం ఉండదు. మీ మీద అధికారులకు చాడీలు చెప్పే ఓ వర్గం వలన తాత్కాలికంగా ఇబ్బందులను ఎదుర్కొంటారు. వృత్తి, వ్యాపారాల పరంగా సానుకూలమైన ఫలితాలు గోచరిస్తున్నాయి. శివాలయంలో రుద్రాభిషేకం చేయించుకోవడం మంచిది. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి. ఋణాలు చేయకండి.

Copyright © 2011 mulugu.com All Rights Reserved

**మే** ఆర్ధిక సర్దుబాట్లను నేర్పుగా చేసుకోగలుగుతారు. అనతి కాలంలో ప్రారంభించబోయే నూతన కార్యక్రమాలకు గాను మితంగా శ్రమిస్తారు. ఒక విషయంలో ఇంతకాలం చోటు చేసుకున్న స్తబ్దత సడలుతుంది. ప్రత్యర్ధి వ్యూహాలను అమలు పరుస్తారు. ఎవరినీ ఏ సహాయం అర్ధించకుండా స్వయంగా మీపనులను మీరే పర్యవేక్షించుకుంటారు. గతంలో మీరు చేసిన తాలూకా కృషి ఫలితాలను ఈ వారం అందుకుంటారు. వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా చెప్పుకోదగిన ఒడిదుడుకులేవీ చోటు చేసుకోవు. జీవితభాగస్వామితో భేదాభిప్రాయలు ఏర్పడే సూచనలున్నాయి. నాగసింధూరం ధరించండి.

**జూన్** కొత్త విషయాలు గ్రహిస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. చర్చలలో పురో గతి కనిపిస్తుంది. మీ మాటల చాతుర్యంతో అందరినీ ఆకట్టుకుని ముందుకు సాగుతారు. పెట్టుబడు లలో లాభాలు పొందుతారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ప్రముఖులను కలుసుకుని ముఖ్యమైన విషయాలను చర్చిస్తారు. దూరప్రాంత ప్రయాణ యత్నాలలలో సాంకేతిక లోపాలు చోటు చేసుకుంటాయి. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి.

**జూలై** చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా సాగుతాయి. చిన్ననాటి మిత్రులను కలుసుకుని ఉల్లాసంగా గడుపుతారు.బంధువులనుండి కీలక సమాచారం అందుకుంటారు. మీ ప్రయత్నాలు అనుకూలంగా సాగుతాయి.వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సోదర వర్గానికి సహాయ సహకారాలు అందిస్తారు. భూములు, గృహం వాహనాలు కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి. కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. వివాదాలకు దూరంగా ఉండండి. అన్య భాషలు నేర్చుకొనడానికి మీరు చేసే యత్నాలు ఫలిస్తాయి. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి.

**ఆగస్టు** ఈ మాసం ఇంటా బయటా అనుకూలమైన వాతావరణం ఉంటుంది. అందరిలోనూ ప్రత్యేక గౌరవం పొందుతారు. విద్యా, ఉద్యోగావకాశాలు లభిస్తాయి. బంధువులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు రాగలవు. రాజకీయ కళారంగాల వారికి యోగదాయకంగా ఉంటుంది. షేర్లు, భూముల క్రయవిక్రయాలు లాభసాటిగా సాగుతాయి. విందు, వినోదాలలో పాల్గొంటారు.వ్యక్తిగత ఋణాలు మంజూరవుతాయి. ఒక వర్గానికి ఉద్దేశ్య పూర్వకంగానే దూరంగా ఉంటారు. అందుకు గల ప్రత్యేక కారణాలు మీకు తప్ప ఇతరులకు తెలియవు.

Copyright © 2011 mulugu.com All Rights Reserved

Mulugu.com

**సెప్టెంబరు** పని విభజనను చేస్తారు. నూతన ఆదాయ, మార్గాలను అన్వేషిస్తారు. మీ పరపతిని పెంచుకోవడానికి చేసే యత్నాలు పెద్దగా ఫలించవు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. అవిశ్రాంతంగా శ్రమించడం వలన వత్తిడికి లోనవుతారు. మీ సన్నిహితులు మీపరిధులలో లేని పనులను చేసి పెట్టమని మొహమాటాలతో ఇరుకున పెడతారు. ఆదాయ వ్యయాలపైన దృష్టిని సారిస్తారు. కోర్టు వ్యవహారాలు వాయిదాలలో ఉంటాయి. ఏకపక్ష నిర్ణయాలు తొందరపాటు వాగ్దానాలు చోటు చేసుకుంటాయి. అర్థంలేని ఆలోచనలు విసుగుపుట్టిస్తాయి. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయడం చెప్పదగినది.

**అక్టోబరు** వివాహాది శుభకార్యాలు సానుకూల పడతాయి. ప్రతిష్టను నిలబెట్టుకుంటారు. కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారు. ఒకే సమయంలో అనేకమైన పనులను చక్కబెట్టుకోవలసిన స్థితి ఏర్పడినప్పటికీ సన్నిహిత వర్గం అందుబాటులో ఉండటం వలన పెద్దగా ఇబ్బంది పడరు. గతంలో పొదుపు చేసిన ధనాన్ని ఈమాసంలో ఒక శుభకార్య నిమిత్తం ఖర్చు చేస్తారు. నూతన వస్త్రాభరణాలను కొనుగోలు చేస్తారు. డాంభికానికి దర్పానికి ప్రాముఖ్యతనిస్తారు. నూతన వ్యాపారాలను ప్రారంభిస్తారు. రహస్య వ్యూహాలను అవలంబిస్తారు. నిత్యం తెల్లజిల్లేడు వత్తులతో దీపారాధన చేయడం మీకు చెప్పదగినది.

MULUGU.COM

**నవంబరు** బాధ్యతాయుతంగా వుంటారు. నూతన పెట్టుబడుల విషయాలలో తొందరపాటు వద్దు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. నిత్యం లక్ష్మీతామర వత్తులతో దీపారాధన చేయడం చెప్పదగిన సూచన. దూరప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. శుభవార్తలను అందుకుంటారు. నూతన వస్తు, వస్త్రాలను కొనుగోలు చేస్తారు. విదేశీయాన యత్నాలు ఫలిస్తాయి. స్వయం కృతాపరాధాలు చోటు చేసుకున్నప్పటికీ దైవానుగ్రహం రక్షిస్తుంది. వ్రాత పూర్వక ఒప్పందాలను అనుకున్న విధంగా చేసుకోగలుగుతారు.

**డిసెంబరు** ఈ మాసం కోర్టు కేసులు పరిష్కార దశకు చేరుకుంటాయి. పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. నిత్యం నాగసింధూరం ధరించటం అన్ని విధాలా శ్రేయస్కరం. విదేశీ పర్యటనలు ఉంటాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. ఆధ్యాత్మిక సాంప్రదాయ కార్యక్రమాలలో పాల్గొంటారు. సంతాన పురోభివృద్ధిపైన దృష్టిని సారిస్తారు. గ్రహణ జాగ్రత్తలు పాటించండి.

Copyright © 2011 mulugu.com All Rights Reserved